విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 22, ఏప్రిల్ 2023

రూ.1.48 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో రూ. 1.48 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. రూ. 75 లక్షలతో నిర్మించిన 2 ఓవర్ హెడ్ ట్యాంకులు, రూ. 30 లక్షలతో కూరగాయల మార్కెట్, రూ.30 లక్షలతో సిసి రోడ్లు,రూ. 13 లక్షలతో నిర్మించిన మురికి కాలువలను ప్రారంభించారు. ఎంపీ మాటాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా పనిచేస్తూ ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు పుణ్య లక్ష్మీదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, సర్పంచ్ మేకల ఓబులేష్, వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, రైతు సలహా మండలి చైర్మన్ పోచ రాధాకృష్ణారెడ్డి, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ముసాని శివానందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బుడ్డా విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు బుడ్డా ఈశ్వర రెడ్డి, ఖాతా దస్తగిరిరెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు రామకృష్ణారెడ్డి, ఫణీత్ కృష్ణ, వివిధ శాఖ అధికారులు, అధిక సంఖ్యలో నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె ఏఐటీయూసీ కార్యాలయంలో ఆటో యూనియన్ కార్మికుల ముఖ్య సమావేశం శుక్రవారం జరిగినది. ఈ సమావేశానికి ఆటో యూనియన్ అధ్యక్షులు నాగాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ బాలకృష్ణ మాట్లాడుతూ మే ఒకటో తేదిన కార్మిక దినోత్సవంగా పేర్కొన బడిందని దీనికి ప్రతి ఒక్క కార్మికుడు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, పాపన్న,మహీంద్రా తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షలతో ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పంటలు సాగు చేసు కుంటున్నా భూములలో సేకరించిన చేస్తున్న మట్టి పరీక్షలు రైతన్నలకు ఎంతో ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మట్టి సేకరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని 16 రైతు భరోసా కేంద్రాల పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు మట్టి నమూనాలను సేకరించారన్నారు. మట్టి పరీక్షల వలన పొలాలలో పోషక ఖనిజాలు లవణాలు ఎంత మేరకు ఉన్నాయనిది తెలుస్తుందన్నారు.పంటల సాగుకు ఉపయోగపడే విధంగా భూసారం పెంచుకోవచ్చు అన్నారు. వీరి వెంట వి ఏ ఏలు సుప్రియ, సందీప్, సుబ్రహ్మణ్యం, వనిత, స్నేహ తదితరులు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమా న్ని చేపట్టారు.సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాయిసుదర్శన్ దాతల సహకారంతో పోలీసులు, హమాలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే స్థానిక బసవన్నకట్ట వీధి రామాలయం వద్ద రచ్చబండ యూత్ సభ్యులు ఆవుల నరసింహప్రతాప్ అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,పగిడాల బాబు,హరికృష్ణ ,నవీన్, రాఘవ, మొహిద్దీన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతే ...ఆరోగ్య రక్ష

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం అని నినాదంతో ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఒక నూతన కార్యక్రమం శ్రీకారం చుట్టి, ప్రతి శుక్రవారం గ్రామాలలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మండలంలోని తరిగొప్పుల గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించామని సచివాలయం ఏఎన్ఎం మహేశ్వరమ్మ అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో కొన్ని నూతన మార్పులు తీసుకువచ్చి గ్రామాలలోని రూపురేఖలను మార్చిందాన్ని ఆమె తెలిపారు.మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రభావతమ్మ, ఆశ వర్కర్లు ఎలిశమ్మ రవణమ్మ వసంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రధానోపాధ్యా యులు కోటయ్య, వొకేషనల్ ట్రైనర్ బాలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పారిశ్రామిక సందర్శన ఏర్పాటు చేశారు.చాగలమర్రిలోని 2,4 సచివాలయాలను సందర్శించి సచివాల య వ్యవస్థ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అబ్దుల్లా, ఉపాధ్యాయులు మహబూబ్‌భాష, బురాందీన్‌బాబా, మధురిమ, వ్యాయామ సంచాలకులు దాదాపీర్,భారతి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవ రత్నాలతో నవశకం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : నవ రత్నాలతో నవ శకాన్ని రాష్ట్రానికీ పరిచయం చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని మునిసిపల్ కో అప్షన్ మెంబర్ వైఎస్సార్ రఫీ అన్నారు. సీఎం ఆదేశాల మేరకు బుగ్గన రాజారెడ్డి డోన్ చరిత్రలోనే మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి, ప్రజాసమస్యలపై దృష్టి పెట్టడంతో రాష్ట్రంలోనే డోన్ నంబర్ వన్ స్థానంలో అభివృద్ధి జరిగిందని అన్నారు.జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంతో వైసీపీ పార్టీ ప్రజలకు మరింతా దగ్గర అయిందని తెలిపారు.నవ రత్నాలు, ఆరోగ్య శ్రీ, నిరుపేదలకు వరమని తెలిపారు. బుగ్గన నాయకత్వంలో డోన్ నియోజకవర్గ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని కావున ప్రజలంతా బుగ్గన కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ శీను, కుమార్, చాంద్ ,సిద్దయ్య, ఖా జావలి, రహంతుల్లా వాలంటరీలు, గృహసారథులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు జ్ఞాపక అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లి : ఒంగోలు జిల్లా మార్కాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు జ్ఞాపికను అందచేస్తున్న ఒంగోలు నెల్లూరు పార్లమెంటుల కోఆర్డినేటర్ బనగాన పల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర–కోసిగి: ఈనెల 25వ తేదీ కోసిగి మీదుగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో జరుగు పాదయాత్ర ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి బీరప్ప దేవాలయంలో టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేశ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూటీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని, కేవలం దౌర్జన్యాలు అక్రమాలు చేస్తూ , నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతుందన్నారు. నవరత్నాల పేరుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచి అప్పుల రాష్ట్రంగా మిగిలిందన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని నారా లోకేష్ చేస్తున్న పాద యాత్రను ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆదరించి విజయవంతం చేయా లని కోరారు. అయ్యన్న , మహదేవ, కొండగేని. వీరారెడ్డి , డీలర్ నరసన్న , భరద్వాజ్ శెట్టి ఉమర్ సాబ్ , ఖలందర్ , గౌస్ ,మారెప్ప , లక్ష్మీకాంత్ , గోపాల్, ఐరన్గల్ . శివ , వందగల్లు నరసింహులు , చిన్న బొంపల్లి.నరసింహులు , తదితరులు పాల్గొన్నారు

Change of Name

I KATTUBADI MUBEEN BEGUM (old name) W/o KATTUBADI MOHAMMAD RAFI, H. No.25/300 G-1, Behind Ramalayam, sanjeeva nagar, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name KATTUBADI MUBEEN BEGUM (old name) TO SHAIK MUBEEN BEGUM (new name) and known as SHAIK MUBEEN BEGUM

బీజేపీని ఓడిద్దాం...ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర - డోన్ : ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించాల్సిందేనని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా డోన్ పట్టణంలో టీచర్స్ కాలనీ, తారక రామ్ నగర్, ఇందిరానగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, పి.సుంకయ్య,సిపిఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్, ప్యాపిలి మండల కార్యదర్శి పి.వెంకటేష్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఆర్. సుగుణమ్మ, మండల అధ్యక్ష కార్యదర్శులు హసీనా, దేవమణి మాట్లాడుతూ మోడీ అవినీతి లేని పాలన అందిస్తానని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో జమ చేస్తానని ధరలు తగ్గిస్తానని, 2014 వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చినారు నేటికీ 9 సంవత్సరాలు అయినా ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షులు పుల్లయ్య,రామ్మోహన్, బాల మద్దయ్య,సిద్దు పాల్గొన్నారు.

బనగానపల్లి : జాతీయ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలో ఆస్థానం రోడ్లో మండల కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీపీఐ నాయకులు మాట్లాడుతూ గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెంచి సామాన్య ప్రజల నడ్డి విడుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ బాలకృష్ణ,గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాశంగి రాముడు, సీపీఐ నాయకులు శివ నాగయ్య, సుబ్బయ్య,ఏఐటీయూసీ బనగానపల్లె అధ్యక్షులు కుల్లాయి స్వామి, పెద్దయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : బిజెపిని ఓడిద్దాం జాతీయ గ్రామీణ ఉపాధి హామీని రక్షించుకుందాం అని సీపీఐ తాలూక కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి నరసింహ నాయక్, పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో ప్రచార బేరి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిధులు తగ్గించి గ్రామీణ పేదల కూలీల పొట్టకొడు తున్నారన్నారు. గ్రామీణ పేద కూలీలకు ఉపాధి లేకుండా మరింత పేదలాగా చేసింది కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం రెండు పూటలు పనిని రద్దు చేసి, పాత పద్ధతి కొనసాగించాలన్నారు. గ్రామీణ కూలీలు ఐక్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. ఉపాధి హామీ నిధులు పెంచి, రూ.600 కూలీ ఇవ్వాలి, 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, పార్లమెంటులో చట్టం చేయాలి, రుణ విమోచన చట్టం తీసుకురావాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులందరికి కౌలు కార్డులు ఇవ్వాలి, కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ప్రతాప్, మహబూబ్, సీపీఎం జిల్లా నాయకులు ఏ.రణధీర్, మండల నాయకులు సుధాకర్, మా భాష, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - నంద్యాల : పరమ పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు, ప్రజల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక భావాలు రేకెత్తిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి యస్.బి అంజాద్ బాషా పేర్కొన్నారు. నంద్యాల పట్టణం ఆర్.కె. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావాత్-ఏ- ఇఫ్తార్, ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్, ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యేలు శిల్ప చక్రపాణి రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, తోగూరు ఆర్థర్, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి., మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ సోదరులు కూడా భాగస్వాములై మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. గత ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కేవలం 2,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పది రెట్లు అధికంగా 22 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందనిన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ సమావేశంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు, మైనారిటీ నాయకులు, మత గురువులు, మత పెద్దలు తదితరులు పాల్గొని ఇఫ్తార్ విందును విజయవంతం చేశారు.

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

విశాలాంధ్ర - అవుకు : మన ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది అని ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ అవుకు సచివాలయ ఒకటి పరిధిలో జరుగుతున్న ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి వినోద్ కుమార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమ లార్వా ఉన్నాయేమో ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పరిశీలించి వాటిని పంచాయతీ సిబ్బందిచే నిర్మూలింప చేయాలని ఆదేశించినారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం జరుగు ఈ ఫ్రైడే డ్రైడే లో భాగంగా గ్రామ ప్రజలకు జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా దోమకాటు ప్రమాదకరమని దాని వలన మలేరియా ,డెంగ్యూ ,చికెన్ గున్య ,మెదడు వాపు, బోధకాలు వంటి వ్యాధులు రావచ్చని, దీని నివారణకు ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు, డబ్బాలు టైర్లు, కొబ్బరి చిప్పలు, మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి చెందునని అలాంటి వాటిని ఎప్పటికప్పుడు తొలగించవలయునని తెలిపినారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను పాత్రలను శుభ్రపరిచి తిరిగి నేను నింపుకోవలెనని తెలిపినారు. దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమతెరలు వాడవలెనని వివరించినారు. జ్వరం ఉన్న వెంటనే గ్రామం లో ఉన్న ఆరోగ్య కార్యకర్త దగ్గర రక్త పరీక్ష చేయించుకుని తగిన చికిత్స వీలైనంత త్వరలో తీసుకోలే వలెనని ఆ తర్వాత ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స పొందవలెనని అన్నారు. ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని దీవించండి

విశాలాంధ్ర - పగిడ్యాల : మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలోని ఒకటవ సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే ఆర్థర్ గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలనను గురించి వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి అధికారులకు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు అనే స్టిక్కర్లను ఇంటింటికి అతికించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసిల్దార్ భారతి,సచివాలయసిబ్బంది, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పరిశుభ్రతకు చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో పారిశుద్ధ్యము మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈఓపిఆర్‌డి నాగేంద్రయ్య తెలిపారు. మండలంలోని మద్దూరు,పెద్దవంగలి,శెట్టివీడు,గొడెగనూరు మల్లెవేముల, చిన్నవంగలి,పెద్దబోధనం,చింతలచెరువుతదితరసచివాలయాల పరధిలోని గ్రామాలలో శుక్రవారం డ్రైడే సందర్భంగా పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఓవర్ హెడ్ ట్యాంకులు,మినీ ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ చల్లారు. మురికి కాలువలను శుభ్రపరచి,నీరు నిల్వ ఉన్న చోట వేస్ట్‌ఆయిల్,బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈఓపిఆర్‌డి మాట్లాడుతూ గ్రామాలలో వృధా నీటిని రోడ్లపై వేయరాదని ప్రజలను కోరారు.

ఐఎన్‌టిఎస్‌ఓలో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర - నందికొట్కూరు : జాతీయస్థాయిలో మార్చి 25న జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలలో నంద్యాల జోన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల ఏజీఎం సురేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల లో స్థానిక చామకాలువ దగ్గర ఉన్న నంద్యాల శాఖ నందు ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ నందు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించడం జరిగిందన్నారు. ఒలంపియాడులో జాతీయస్థాయి లెవెల్ 2లో 1973 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించాలన్నారు. వాటిలో నంద్యాల 4 చామకాలువ విద్యార్థికి లాప్టాప్ గ్రాండ్ ప్రైజ్ గా మొదటి బహుమతి రావడం జరిగిందని ఆత్మకూరు, నందికొట్కూరు, డోన్, బనగానపల్లి,నంద్యాల శాఖల విద్యార్థులకు లెనోవో ట్యాబులు రెండవ బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా 400 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికె ట్స్ సాధించారన్నారు. ఈ బహుమతులను ఎంఈఓ శ్రీ బ్రహ్మం చేతుల మీదుగా విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటయ్య చౌదరి, కోఆర్డినేటర్ గోవిందు, ప్రిన్సిపల్ బాబు, జయలక్ష్మి, రఘునాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - కొత్తపల్లి : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ మండల కమిటీ రాజేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ చంద్రశేఖర్ నాయకు వినతిపత్రం అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ మారుమూల మండలమైన కొత్తపల్లి నుంచి ప్రతి సంవత్సరం దాదాపు 300-400 మంది పైబడి విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుల కోసం ఆత్మకూరు,నంద్యాల, కర్నూలు ఇంకా ఇతర పట్టణాల్లోని ప్రయివేటు కళాశాలలకు వెళ్లడం ద్వారా విద్యార్థులకు ఆర్థిక భారంగా ఉంటుందని అన్నారు. ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటి వరకు కొత్తపల్లి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ మండలంలో కాలేజీలో ఏర్పాటు చేస్తే వారి భవిష్యత్తు బంగారు బాట వేసినట్టు ఉంటుందని వారు తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, జూనియర్ కళాశాల ఏర్పాటు కృషి చేయాలని కోరారు.లేనియెడల ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఐసా) ఆధ్వర్యంలో విద్యార్థులను, ప్రజలందరినీ ఐక్యం చేసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా మండల నాయకులు వర్ధన్,నాని,రాజు,హేమంత్ పాల్గొన్నారు.

స్థలాలను కాపాడాల్సిన ప్రభుత్వమే భక్షించడం ఏంటి..?

విశాలాంధ్ర - కర్నూలు (రూరల్) : జగన్నాథ్ గట్టులోని జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ స్థలంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా చూపించడం విడ్డూరంగా ఉందని కర్నూల్ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా విమర్శించారు. శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పాత్రికేయుల కష్టార్జితంతో సంపాదించుకొని ఇల్లు కట్టుకోవాలన్న కలను ప్రభుత్వం భగ్నం చేయడం బాధాకర విషయం అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్రికేయుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని స్థలాన్ని సొసైటీకి అప్పగిస్తే నేడు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చడం సరైనది కాదన్నారు. కర్నూలు జిల్లాలోని జగన్నాథ గట్టులో జర్నలిస్టులకు ఇచ్చిన భూమిని సొసైటీ పేరు మీద కాకుండా ప్రభుత్వ భూమి అని ఉండటం సిగ్గుచేటు అన్నారు. వెంటనే ప్రభుత్వం ఆన్లైన్‌లో మార్పు చేసి పాత్రికేయులకు న్యాయం చేయాలని లేనివక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ తీసుకునే నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని పాత్రికేయులకు న్యాయం జరిగే వరకూ ఇక తమ పోరాటం ఆగదన్నారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న పాత్రికేయులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులకు పత్రాలు సమర్పిస్తున్న, విన్నవించుకున్న పాత్రికేయులకే న్యాయం జరగకపోతే ఇక సామాన్యుడు పరిస్థితి ఏంటో ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.
లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

పెళ్లి కానుక అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం ఈద్గా నగర్ కు చెందిన ఖాజామొహిద్దీన్ కుమార్తె వివాహం సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని వధువు తరఫున పెళ్లి కార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్ళికానుకను అందజేస్తా మన్నారు. బనగానపల్లె ఉపసర్పంచ్ బురానుద్దీన్, మద్దిలేటి రెడ్డి, శేషారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, రాయలసీమ సలాం , నుసి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణంలోని 100ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు అబ్దుల్లా అండ్ కంపెనీ ఇండస్ట్రీస్ అధినేత షేక్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి షేక్ అబ్దుల్లా జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం రంజాన్‌కు పేద ముస్లిం కుటుంబాలకు తన వంతు సహాయంగా రంజాన్ తోఫాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహమ్మదీయులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ముస్లిం పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ముస్లింలకే కాకుండా ఇతరులకు కూడా సహాయ సహకారాలు చేయడానికి తనకు తగిన శక్తిని ఇవ్వాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అబ్దుల్లాకుటుంబసభ్యులుపీరా,రఫీక్,చాంద్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల స్థలాన్ని ఆన్‌లైన్‌లో చేర్చాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగన్నాథగట్టులో ప్రభుత్వం జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఆన్‌లైన్‌లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ స్థలంగా ఆన్‌లైన్‌లో చూపాలని ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం డీఆర్‌ఓ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. 2009లో సర్వేనెం 478లో 15,44 సెంట్ల స్థలం నాటి వైఎస్ఆర్ ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించింది. జర్నస్టులు సొసైటీ ద్వారా కొనుగోలు చేసి 254 మందికి సొసైటీ రిజిస్టర్ చేసింది. అయితే ఈ స్థలం ప్రస్తుతం ప్రభుత్వ స్థలంగా ఆన్‌లైన్‌లో చూపిస్తుందని, అధికారులు వెంటనే దీనిని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ స్థలంగా చూపాలని వినతిపత్రం అందచేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షకార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాసులుగౌడ్, ఐజేయూ సభ్యులు కె నాగరాజు, సహాయ కార్యదర్శులు శివ, అవినాష్, కోశాధికారి అంజి, సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ గుప్తా, శ్రీనాద్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సబ్‌ఎడిటర్ మనోహర్, ఉన్నారు.

న్యాయమూర్తులకు సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి కేశవ్, ఎక్సైజ్ జడ్జి భార్గవికి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షర్మిలకి, జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా కోర్టులో న్యాయ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం.వి చక్రపాణి, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్,కోశాధికారి షఫత్ లైబ్రరీ సెక్రెటరీ రవికుమార్, మహిళా ప్రతినిధి జాస్మిన్, రాకేష్, న్యాయవాదులు రవికాంత్, ప్రసాద్, ఆంజనేయులు, సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో నిత్యం పెరిగిపోతున్న మెడికల్ మాఫియా ఆగడాలను నియంత్రించి రక్తాన్ని పిలుస్తున్న మెడికల్ ఏజెన్సీ మెడికల్ షాపులపై చర్యలు తీసుకుని ప్రజలందరికీ అందుబాటులో అన్ని రకాల మందులు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంగర శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఆర్ భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ నగర ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న శ్రీనివాసులు బిసన్నలు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ప్రవేట్ హాస్పిటల్ వైద్యులు మెడికల్ ఏజెన్సీలు మెడికల్ షాపులో యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి నకిలీ మందులను విక్రయించడమే కాకుండా స్పెషలిస్ట్‌గా చెప్పుకునే డాక్టర్లు వారు రాసే మందులు వారి మెడికల్ షాపులో తప్ప మరి ఏ ఇతర మెడికల్ షాపులో దొరకడం లేదని వారు వాపోయారు. దీనికి కారణం ఆ మాత్రల రేట్లు తయారు చేసిన దానికంటే పది రెట్లు ఎక్కువ అమ్ముకోవడానికి అవకాశం కల్పించే విధంగా ఫార్మాసిటికల్ కంపెనీలు మెడికల్ ఏజెన్సీలు కొన్ని షాపులకే పరిమితం చేస్తున్నాయన్నారు. చాలామంది ప్రజలు మందులకే వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుందని వారు వాపోయారు .గుండెపోటు వచ్చిన వెంటనే వైద్యులు వాడే స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్, ప్రైవేట్ హాస్పిటల్‌లోని మెడికల్ షాపులు 7వేల రూపాయల నుండి 9,000 రూపాయలకు విక్రయిస్తున్నారని అదే ఇంజక్షన్ కార్డియాలజీ డాక్టర్లకి కేవలం 1000 రూపాయలలోపు మాత్రమే దొరుకుతుందన్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. ఔషధ నియంత్రణ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని వాళ్లు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు హుస్సేన్ భాష, చంటి,చిన్న,చరణ్, పాల్గొన్నారు.

విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

విశాలాంధ్ర - కర్నూలు : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్ని అందిస్తూ అలరిస్తోంది. ఈ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో కథతో మీ ముందుకు రానుంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు..మీజీ తెలుగులో ప్రారంభం కానున్న'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది.

గ్రామాలలోని సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లోనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఈఓఆర్డి సంజప్ప అన్నారు. శుక్రవారం చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాలన్న, నాగభూషణం, సిసింద్రీ, నరేంద్ర, జయరామ్ నాయక్, సురేంద్ర్‌నాథ్, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న నాడు నేడు అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహళ్లి హైస్కూల్ లో 12 అదనపు గదులు విద్యుత్, త్రాగునీరు ,మరుగుదొడ్లు,మూత్రశాలలు మరమ్మత్తు పనుల కోసం నాడు నేడు రెండు పదకం ద్వారా రెండు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. హై స్కూల్ చైర్మన్ లింగప్ప ఆధ్వర్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి .వంటగది నిర్మాణం పనులు పూర్తయ్యాయి. అలాగే మరుగుదొడ్ల నిర్మాణం పనులు కూడా ముగిశాయి.నాడు నేడు నిధులతో పాఠశాలలో ఫ్లోరింగ్ విద్యుత్ ఇతర పనులు జరుగుతున్నాయని ఏ ఈ సోమప్ప తెలిపారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు. నిమ్మనూరు నారాయణస్వామి సహకారంతో పాఠశాల అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని సర్పంచ్ ఆరుబట్ల నాగమ్మ పాఠశాల చైర్మన్ లింగప్ప తెలిపారు.పాఠశాల విద్యార్థులకు సమస్యలు తీరుతాయని నిధులు మంజూరు చేసినందుకు మంత్రి జయరాంకు కృతజ్ఞతలు తెలిపారు.

బసలదొడ్డిలో భూ రీసర్వే

విశాలాంధ్ర -పెద్దకడబూరు : మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో భూ రీసర్వేలో భాగంగా శుక్రవారం పొలాల్లో హద్దురాళ్లు పాతేందుకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఇందుకు సంబంధించి గ్రామ సర్పంచ్ బుడ్డా అంజినమ్మ, వైసీపీ నాయకులు శివరాం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హద్దురాళ్లు పాతడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని భగవంతున్ని కోరారు. ఈకార్యక్రమంలో వీఆర్వో ఆంజనేయులు, గ్రామ సర్వేయర్ రాజశేఖర్, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

విద్యలో రాణించాలి

విశాలాంధ్ర - హొళగుంద : వరలక్ష్మి, అంబేద్కర్ పొదుపు లక్ష్మీ సంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజన్ సీజన్ హాస్టల్లో ఎంఈఓ ఈరన్న శుక్రవారం తనిఖీ చేశారు.ఎంఈఓ ఈరన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించా లని కోరారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు విద్యార్థులకు హాస్టల్ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు విద్యార్థులకు నాణ్యమైన బోధన ఆహారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సీజనల్ హాస్టల్లో ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఎంఈఓ వెంట సిఆర్పి తుకారం రేణుక లక్ష్మన్న ఉషోదయ రూరల్ ట్రస్ట్ డెవలప్మెంట్ అధ్యక్షుడు సిహెచ్ నాగరాజ్ ఉపాధ్యాయులు దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జహళ్లిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నదని ప్రజలు ఆరోపించారు .1972లో జనవాస మధ్య విద్యుత్ ట్రాన్స్ఫార్లను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు .విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఇండ్లు గృహాలు గుడిసెలను ప్రజలు ఏర్పాటు చేసుకుని కాలం గడుపుతున్నారు. ఒక్కొక్కసారి విద్యుత్తు అధిక లోడు వల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మలో అగ్గి రవ్వలు ఏర్పడతాయని దీనివల్ల ఇండ్లకు ప్రమాదం జరుగుతుందని ప్రజలు భయాందోళన చెందారు. వర్షాకాలంలో విద్యుత్ ట్రాన్స్ఫర్ కింద నడవాలంటే భయం భయంగా ఉంటుందన్నారు .విద్యుత్తు ట్రాన్స్ఫర్ చుట్టూ ఎలాంటి కాంపౌండ్ గోడ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు,పశువులు, పిల్లలు ట్రాన్స్ఫార్మర్ కింద అడ్డదిడ్డంగా తిరుగుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎప్పుడూ రద్దీగా ఉంటుందని వర్షాకాలంలో ఈదురు గాలులు వీచితే విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల అగ్గి రవ్వలు మంటలులేస్తాయని ప్రజలు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు వేరే చోటికి మార్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించా లని ప్రజలు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఏఈ ఓబులమ్మ మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బదిలీ చేయడానికి స్థలం కొరత ఉన్నదని స్థలం ఎవరైనా ఇస్తే విద్యుత్ ట్రాన్స్ఫర్ బదిలీ చేయడానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు .ప్రస్తుతానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

బీజేపీని ఇంటికి పంపుదాం...దేశాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర - పత్తికొండ : ఈనెల 26న పత్తికొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నారు. మోడీ కార్పొరేట్ శక్తుల ముందు మోకరిల్లి, దేశ సంపదను వారికి అప్పణంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నిత్యావసర ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. భారతదేశం లౌకిక దేశం అని, అయితే బీజేపీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు రాజేస్తూ దళితులు, మైనార్టీల పైన దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు సాధించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని వారు పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈనెల 14నుండి ప్రచార బేరి పాదయాత్రను చేపటడం జరిగిందన్నారు. ఈ నెల 26న పత్తికొండలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, పత్తికొండ, తుగ్గలి, మద్దికేర సిపిఐ మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్, నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఈరన్న, రంగన్న, నెట్టికంటయ్య, పెద్దయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాదతో దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపిని ఇంటికి సాగు నంపుదాం దేశాన్ని రక్షించుకుందాం అంటూ, బిజెపి ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలపై సీపీఐ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల పరిధిలోని అలవాల, కులుమాల ప్రజాభేరి పాదయాత్ర చేపట్టడం జరిగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్,జి.రంగన్న, మండల కార్యదర్శి నాగప్ప,ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు తెలిపారు.సీపీఐ దుబ్బన్న, హనుమంతు, గోపాల్,ఈరన్న, నరసింహులు,సీనప్ప, జయరాం మరియు హమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మోడీ ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్య వర్గ సభ్యులు పరమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు, శీను, సీపీఐ శాఖ కార్యదర్శి నరసన్న, వీరేష్, నాగలక్ష్మి, ఎల్లమ్మ, రంగమ్మ, లక్ష్మి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

నందవరం : నందవరం మండలం పోనకలదిన్నె గ్రామంలో సీపీఐ, సీపీఎం, ఆధ్వర్యంలో ప్రచార ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సీపీఎం నాయకులు గుణశేఖర్, మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకవిధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బీజేపీ వైసిపి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. నరసింహులు,పెద్దయ్య, శ్రీరాములు, మల్లేష్, నాగప్ప, పాల్గొన్నారు.

వెల్దుర్తి : సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, సీపీఐ మండల నాయకులు ఎల్లప్ప, చిలిపి కృష్ణ,సిపిఎం జిల్లా నాయకులు నాగేష్, సిఐటియు మండలనాయకులు రాజు, గ్రామ రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల అభిరుచులను ప్రోత్సాహించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : చిన్నారుల అభిరుచులను అలవాట్లను గుర్తించి తల్లిదండ్రులూ మరిం త ప్రోచహిస్తే మెరుగైన పలితాలు సాధిస్తారని పెడియాట్రిక్స్ వైద్యురాలు ఏమ్. విజయవాణి సూచించారు. స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్వర్యంలో శుక్రవారం ఈ కిడ్స్ విభాగంలోని యుకేజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కిడ్స్ విభాగం వైస్ ప్రిన్సిపల్ రాధ విద్యా సంవత్సరం రిపోర్ట్ వెల్లడించారు ఆర్ ఐ దుర్గాలక్ష్మి, ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ అరుణ, సాఫ్ట్ స్కిల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

నేడు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : "మే డే" దినోత్సవ సందర్భంగా కర్నూలు నగరంలో నివాసముంటున్న యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలందరికి సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రాంగణంలో ఏప్రిల్ 22న షటిల్ బ్యాడ్మెంట్,చెస్,క్యారమ్స్ ఆటల పోటీలు నిర్వహించబడుచున్నవి. ఈ పోటీలలో కర్నూలురూరల్, అర్బన్,కల్లూరు, వెల్దుర్తి, క్రిష్ణగిరి, గూడూరు, బెళగల్ ,కోడుమూరు, దేవనకొండ ,ఓర్వకల్ మండలాలలో పనిచేస్తున్నవారు, నందికొట్కూరు, పగిద్యాల,మిడ్తూరు,జూపాడు బంగ్లా మండలాల వారు పాల్గొనటానికి అర్హులు. ఉత్సాహవంతులైన యుటిఎఫ్ ఉపాధ్యాయులు జిల్లాలో ఎక్కడ పని చేస్తున్న పాల్గొనవచ్చునని యుటిఎఫ్ నాయకులు ఓ ప్రకటనలు తెలిపారు.

బ్లడ్ క్యాన్సర్ పట్ల భయం వద్దు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : బ్లడ్ క్యాన్సర్‌తో ప్రస్తుతం అధిక సంఖ్యలో సరైన సమయంలో చికిత్స అందుబాటులో లేక ప్రాణాలు సైతం కోల్పోయే పరిస్థితుల్లో హైదరాబాద్, సోమాజిగూడ,యశోద హాస్పిటల్ అత్యుత్తమ చికిత్స అందుబాటులో తీసుకువచ్చి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతూ భరోసా కల్పిస్తున్నట్లు కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో-అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ గణేష్ జేషేత్వార్ పేర్కొన్నారు. శుక్రవారం రెస్టా రెంట్‌లో సోమాజిగూడ, యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాన్స ర్ సర్వైవర్స్ సమ్మిట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో - అంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ గణేష్ జేషేత్వార్ హాజరై వ్యాధి పట్ల అవగాహనా కల్పించారు. కర్నూలుకు చెందిన పలువురు బ్లడ్ క్యాన్స ర్ బాధితులు క్యాన్సర్ వ్యాధి చికిత్స తీసుకొని పూర్తిగా కోలుకోవ దానికి కారణాలు, చికిత్స అందించిన యశోద హాస్పిటల్ యాజమా న్యం, డాక్టర్ గణేష్ జేషేత్వార్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు.

ఇసుక కొరత తీర్చండి

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసి ఇసుక కొరత లేకుండా చుడాలని ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ వెంకటేష్‌నాయక్‌కు విన్నతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్, ఉపాధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ మండలంలో ఇసుక కోరత తీవ్రంగా ఉందని నిర్మాణ పనులు ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవ డం జరుగుతుందన్నారు. ఇసుక కొరత గృహ నిర్మాణ పనులు చేసుకుం టున్న ప్రజలు, ప్రభుత్వ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఇసుక లేకపోవ డంతో పనులు ఆగిపోయాయని వర్షాకాలం ప్రారంభం అయితే ఇసుక దొరికే పరిస్థితి తక్కువని ప్రస్తుతం ఇసుక లేక నిర్మాణాలు ఆగిపోవడంతో ప్రజలు, భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.అధికారులు స్పందించి మండలంలో ఇసుక కొరత తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, యూసుఫ్, పురుషోత్తంరెడ్డి, బజారి, కిష్టన్న, వీరన్నలు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదగడానికి బీఎస్పీలో చేరండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు మండలం కె.తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ గుడిసె చంద్రన్న శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి సమక్షంలో విజయవాడలో జరిగిన పార్టీ సమావేశంలో బీఎస్పీ పార్టీలో చేరారు.బీఎస్పీ జాతీయ 4కోఆర్డినేటర్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం బీసీలకు రాజకీయంగా చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే బిఎస్పీ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కావున బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు అందరూ బహుజనులు భోజన సమాజ్ పార్టీలో చేరి రాజకీయంగా అగ్రవర్ణాలతో సమానంగా ఎదగడానికి బహుజన్ సమాజ్ పార్టీని బలపరిచి రాజ్యాధికారంలో వాటాను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 175సీట్లకు గాను 100 సీట్లు బీసీలకే కేటాయిస్తున్నట్లు వారు ప్రకటించారు కర్నూలు జిల్లాలో కూడా ఎమ్మిగనూరు మంత్రాలయం ఆదోని ఆలూరు పత్తికొండ తదితర నియోజకవర్గాలలో మీటింగ్ అధికంగా ఉన్నారని బీసీలకు అధిక ప్రాధాన్య నిర్మిస్తూ శాసనసభ స్థానాలను 2024ఎన్నికలలో టికెట్లను బహుజన సమాజ్ పార్టీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆద్య మలికల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే లకేరాజారావు, కోఆర్డినేటర్ బాలయ్య కోఆర్డినేటర్ సంపద రావు, కోఆర్డినేటర్ చిత్ర సేన, రాష్ట్ర అధికార ప్రతినిధి వందనకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్షులు జైరాజు,జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్ ,కర్నూలు జిల్లా ఇన్చార్జిలు వనుమన్న,అరుణ్ కుమార్,ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆరెకంటి నాగరాజు, ఏమేనూర్ నియోజవర్గం ఇంచార్జ్ బంగారపు హఫురు, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, పత్తికొండ అధ్యక్షులు మధు,కోడుమూరు నియోజకవర్గం నాయకులుచిన్నగిడ్డయ్య, పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ మూలింటి బాలకృష్ణ మృతి

విశాలాంధ్ర - ఆస్పరి : మాజీ మంత్రి మూలింటి మారెప్ప సోదరుడు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మూలింటి బాలకృష్ణ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసు కున్న మాజీ మంత్రి మూలింటి మారెప్ప, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, పత్తికొండ రామచంద్రారెడ్డి, శ్రీరంగడు, జడ్పిటిసి దొరబాబు, మాజీ కన్వీనర్ సుంకర రామాంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ గోవర్ధన్, సీఈఓ అశోక్ నాయుడు, కన్వీనర్ పెద్దయ్యలతో పాటు పలువురు వైయస్సార్సీపీ, టిడిపి, సీపీఐ, సీపీఎం, వివిధ ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజాప్రతినిధులు బాలకృష్ణ పార్థవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో మంత్రిగా పనిచేసిన మూలింటి మారెప్ప సోదరుడు మూలింటి బాలకృష్ణ 2006 నుండి 2011 ఆస్పరి మండల జడ్పిటిసిగా పనిచేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తన తమ్ముడు జిల్లా కేడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర భార్య మూలింటి రాధమ్మను మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా నిలబెట్టి 1050 ఓట్లతో అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంలో ఆయన అత్యంత కీలకపాత్ర పోషించారు. ఆయన కొంతకాలంగా షుగర్, బిపి, గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సాయం త్రం అశేష జన సమూహం మధ్య స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిం చారు. మండలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు దళిత వర్గాలలో మంచి ప్రజా ధారణ ఉన్న నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని, వైయస్సార్సీపి పార్టీకి తీరని లోటని మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు పేర్కొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రిష్ణగిరి, వెల్దుర్తి, ప్రజలకు ప్రతి శుక్రవారం స్థానిక కార్యాలయంలో అందు బాటులో ఉంటా అని ఆమె అన్నారు. ప్రజలకు నాయకు లకు ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే సమస్యలు పరిష్కరిస్తాను అన్నారు. మండల కన్వీనర్ రవి రెడ్డి సుదేపల్లె శరభారెడ్డి,క్రిష్ణగిరి, వెల్దుర్తి మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహజ వనరులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రకృతి ప్రసాదించిన సహజ సిద్ధమైన వనరులను సంరక్షించవలసిన బాధ్యత మన అందరి పైన ఉంటుందని కర్నూలు మాజీ శాసనసభ్యులు ఎస్‌విమోహన్ రెడ్డి అన్నారు. ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ,భారత ప్రభుత్వం, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో .నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూలు జిల్లా ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు, టీడీపీ కార్యకర్తలకు అభిమానులకు టీడీపీ మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి రంజాన్" శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలకు రంజాన్ పండుగ అతి పవిత్రమైన పండుగ అని ముస్లిం సోదర సోదరీమణులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు పచ్చి మంచినీరు కూడా ముట్టుకోకుండా నెల రోజులు ఉపవాస దీక్షలు నియమ నిష్టలతో పాటించిన వారికి దేవుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగజేయాలని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని గౌరు చరిత రెడ్డి ఆకాంక్షించారు.

23న సామూహిక వివాహాలు

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : ఈనెల 23న డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జరుగు సామూహిక వివాహాలకు ఏర్పాట్లు నిర్విరామంగా జరుగుతు న్నాయి. ఈ వివాహాలను ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.వీరేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ మైదానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందస్తు కార్యక్రమా లను వారు తెలియజేస్తూ వివాహాలకు అవసరమైన స్టేజిని సిద్ధం చేస్తున్నామని, ఈ వివాహాలకు ముఖ్య అతిధులుగా ఆదోని ప్రాంతం నుండి ఐఆర్ఎస్ కు ఎన్నికై తెలంగాణ ప్రాంతంలో కస్టమ్స్ అండ్ జిఎస్టి డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న కే. నాగరాజు, జాతీయ మానవ హక్కుల కార్యదర్శి ఎం.వై. మోహన్ రాజ్ న్యూ ఢిల్లీ, దళిత సంఘర్ష్ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముంద్రిగి నాగరాజు కర్ణాటక, దళిత సమస్యలపై పోరాటం చేసి దళితులకు అండగా నిలిచినందుకు గాను ఆయన సేవలకు గుర్తింపుగా ఇటీవల తమిళనాడు యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన డాక్టర్. కొప్లే మల్లికార్జున, విచ్చేయు చున్నారన్నారు. ఈ వివాహాలకు నియోజకవర్గంలోని దళితులంతా విచ్చేసి నూతనవధూవరులను ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు.